క్లుప్తంగా

విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి

జగిత్యాల: విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని డీఈవో రాము అన్నారు. గురువారం స్థానిక పురాణిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగిత్యాలకు చెందిన పబ్బ శ్రీనివాస్, హరికృష్ణ, సంపత్ విద్యార్థులకు ఇంగ్లిష్ లర్నింగ్‌బుక్స్, ఐడీకార్డ్స్, టెక్ట్స్‌బుక్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్‌కు దాతలు చేయూతనిస్తున్నారని, సీసీ కెమెరాలు కూడా ఇచ్చారని పేర్కొన్నారు. హెచ్‌ఎం తిరుపతి, కిష్టయ్య, ప్రభాకర్, చంద్రశేఖర్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

హామీలు అమలు చేయండి

జగిత్యాలటౌన్: ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రూ.10వేల వేతనం, పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఏఐటీయూసీ అనుబంధం మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లుల చెల్లింపు, వేతన హామీల అమలు, మెనూ చార్జీల పెంపు కోరుతూ కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. యూనిఫాంతో పాటు ప్రమాదబీమా, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలన్నారు. పట్టణ ఇన్‌చార్జి వెన్న మహేశ్, సంగెం పద్మ, గుగ్గిళ్ల శారద, కూన సరస్వతి, మాడిశెట్టి కిరణ్, అందె వంశీ, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

క్రీడాపోటీల్లో పాల్గొనాలి

మల్యాల: తాటిపల్లి బాలికల గురుకుల కళాశాలలో ఈనెల 9, 10ల్లో మండలస్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నామని, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని మండల విద్యాధికారి నీలగిరి జయసింహారావు అన్నారు. 9న బాలికల అండర్–14, 17, 10న బాలుర అండర్–14, 17 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

దరఖాస్తులు ఆహ్వానం

కథలాపూర్: మండలంలోని 5 ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో తాత్కాలిక టీచర్, ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో శ్రీనివాస్ గురువారం తెలిపారు. బొమ్మెన, ఊట్‌పెల్లి, పోసానిపేట, తాండ్య్రాల, పోతారం గ్రామాల్లోని పాఠశాలల్లో ఒక్కో ఉపాధ్యాయ, ఆయా పోస్టులున్నాయన్నారు.

మెట్‌పల్లి డీఎల్‌పీవోగా సలీం

ఇబ్రహీంపట్నం: మెట్‌పల్లి డివిజనల్ పంచాయతీ అధికారిగా ఇబ్రహీంపట్నం ఎంపీడీవో మహమ్మద్ సలీంకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డీపీవో మదన్‌మోహన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సలీం బాధ్యతలు స్వీకరించారు.

పీహెచ్‌సీ సీహెచ్‌వోగా వేణుగోపాల్

కథలాపూర్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్(సీహెచ్‌వో)గా వేణుగోపాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ జిల్లాలో హెచ్‌ఈవోగా పని చేసి పదోన్నతిపై కథలాపూర్ పీహెచ్‌సీకి వచ్చారు.

సన్మానం

జగిత్యాలరూరల్: ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా బాధ్యతలు స్వీకరించిన వరందన్, జగిత్యాల అర్బన్ డిప్యూటీ తహసీల్దార్‌గా విధుల్లో చేరిన గాండ్ర రాజేందర్‌రావును గురువారం సాయంత్రం జగిత్యాల, టీజీఆర్‌ఎస్‌ఏ జిల్లా అధ్యక్షుడు గాలిపల్లి ఆనంద్‌కుమార్, చిట్యాల భూమయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజేందర్‌రావు సన్మానించారు. దూస రాజశేఖర్, పంగ రాజేశం, వినయ్, రాజారాం పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

మల్లాపూర్: మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను గురువారం కాంగ్రెస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించాలని వినతిపత్రం అందించినట్లు వారు తెలిపారు. మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలతనర్సయ్య, ముద్దం రాజేందర్‌రెడ్డి, దప్పుల నర్సయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని రేవెళ్ల రవీందర్‌గౌడ్ ఉపాధి కోసం ఇజ్రాయిల్‌కు వెళ్లి ఇటీవల మరణించాడు. ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ వ్యవస్థాపకుడు మెరుగు మహేశ్ ఆధ్వర్యంలో జగిత్యాలకు చెందిన ముంబాయ్ నారాయణ, గంగాధర్‌గౌడ్ వారి కుటుంబానికి రూ.1.50లక్షలు అందజేశారు. గంగస్వామి, తరాల స్వీటి శ్రీను, విజయ్‌గౌడ్ పాల్గొన్నారు.
మల్లాపూర్: రత్నాపూర్‌కు చెందిన మిత్రుడు కారుక సాగర్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడని తెలుసుకొని 7వతరగతి పూర్వ విద్యార్థులు గురువారం పరామర్శించారు. రూ.14వేల ఆర్థిక సాయంతోపాటు క్వింటాల్ బియ్యం, పప్పులు, నూనె, ఇతర సరుకులు అందజేశారు. దివ్యాంగ మిత్రుడు సాగర్ తల్లి అనారోగ్యంతో మృతిచెందగా.. తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగా లేదన్నారు. సాగర్ కూడా ఫిట్స్‌తో అనారోగ్యానికి గురవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.

నెత్తురోడుతున్న రహదారులు

- విచ్ఛిన్నమవుతున్న కుటుంబాలు
- నివారణ చర్యలు చేపట్టినా ప్రమాదాలు

జగిత్యాలక్రైం: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసు, రవాణా శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నా.. వాహనదారుల నిర్లక్ష్యం, నిబంధనలు పాటించకపోవడం, వాహనాలకు సరైన ధ్రువీకరణ పత్రాలు లేక రోడ్డు ప్రమాదాలకు గురౌతున్నారు. దీంతో వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో కఠిన చర్యలు చేపడుతున్నా.. ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు.

- గతనెల 13న రాత్రి వెల్గటూర్ మండలం పాశిగామ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన ముచ్చకుర్తి అనిల్(26), మేడ గణేశ్(25) అక్కడికక్కడే మృతిచెందారు.
- గతనెల 11న జగిత్యాల పట్టణంలోని రవీంద్రనాథ్‌ఠాగూర్ ప్రాంతానికి చెందిన కొమ్ముల వజ్ర(55) అనే మహిళ లారీ ఢీకొని మృతిచెందింది.
- గతనెల 7న కొడిమ్యాల మండలం చెప్యాల వద్ద కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన గుర్రం మమత(30) అనే మహిళ ద్విచక్ర వాహనం పైనుంచి పడి మృతిచెందింది.
- గతనెల 6న జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట శివారులో బాలపల్లికి చెందిన గుంటి రాజేందర్‌ను లారీ ఢీకొనడంతో మృతిచెందాడు.


పొలాస వద్ద రోడ్డు ప్రమాదం(ఫైల్)

- గతనెల 5న కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ శివారులో అయిలాపూర్‌కు చెందిన గడిపెల్లి నరేశ్(36) అనే వ్యక్తి దైవ దర్శనానికి కారులో వెళ్లి వస్తూ చెట్టును ఢీకొని మృతిచెందాడు.
- గతనెల 4న జగిత్యాల పట్టణ శివారులోని లింగంపేట చౌరస్తా వద్ద జగిత్యాల రూరల్ మండలం అంతర్గాంకు చెందిన గర్వందుల శ్రీహరి(55) కంకర కుప్పను ఢీకొని మృతిచెందాడు.

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసు శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధిస్తూ కొరడా ఝులిపిస్తున్నారు. ప్రమాద స్థలాల వద్ద హెచ్చరిక, సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో వాహనదారులు తక్కువ వేగంగా వెళ్లేందుకు స్పీడ్ బ్రేకర్లు, బారీకేడ్స్, రేలింగ్స్ ఏర్పాటు చేశారు. ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాద స్థలాలను గుర్తించి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

వేగానికి కళ్లెం..

జిల్లాలో రవాణా, పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వేగ నియంత్రణ కోసం చర్యలు చేపడుతున్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రధాన రోడ్లకు స్పీడ్ గన్లు ఏర్పాటు చేశారు. అతివేగంగా వెళ్లే వాహనాలను స్పీడ్ గన్ కెమెరాలో చిత్రీకరిస్తుంది. జిల్లాలోని రోడ్ల విస్తీర్ణం, రోడ్ల పనితీరును బట్టి వేగ నియంత్రణను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. సాధారణంగా భారీ వాహనాలు 60 స్పీడ్, సాధారణ వాహనాలు 80 వెళ్లాల్సి ఉంది. కానీ చాలామంది వాహనదారులు నిబంధనలు అతిక్రమించి అతివేగంగా వెళ్తుండడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. 2019లో 397 రోడ్డు ప్రమాదాలు జరగగా.. 2025లో జనవరి నుంచి ఇప్పటివరకు గతంలో కంటే రోడ్డు ప్రమాదాల సంఖ్య 11 శాతం తగ్గింది.

అవగాహన కల్పిస్తున్నాం



జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నారు. ప్రధాన రోడ్ల వెంట హెచ్చరిక, సైన్ బోర్డులు ఏర్పాటు చేయడంతోపాటు వేగ నియంత్రణ కోసం స్పీడ్ గన్లు ఏర్పాటు చేశాం. ఏ వాహనం ఎంత స్పీడ్ వెళ్లాలన్న దానిపై వాహనదారులకు అవగాహన కల్పించేందుకు రోడ్ల వెంట సైన్ బోర్డులు ఏర్పాటు చేశాం. జిల్లావ్యాప్తంగా ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాద స్థలాల వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం.
– అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ, జగిత్యాల


పెగడపల్లి: నామాపూర్ అనుబంధ గ్రామమైన గొల్లపల్లెలో అంగన్‌వాడీ కేంద్రం భవనం అసంపూర్తిగా ఉంది. ఇక్కడ పాఠశాల ఆవరణలో ఏళ్ల క్రితం రూ.5లక్షల మేరకు నిధులు వెచ్చించారు. స్లాబ్, గోడల వరకు పనులు జరిగాయి. భవనం ఫ్లోరింగ్, తలుపులు, పేయింటింగ్, ఇతరత్రా పనులు చేయాల్సి ఉంది. మిగులు పనులు పూర్తి చేయించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. భవన నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శంషేర్ అలీ, పీఆర్ ఏఈ, ఫోన్ నంబరు: 9849365471

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ఆరోగ్యానికి రాగి జావ మేలు

- 50వేల మంది విద్యార్థులకు లబ్ధి
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి: ఆరోగ్యానికి రాగి జావ మేలు చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం రాగి జావ పంపిణీ చేశారు. శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్, రాష్ట్ర విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాయని, బెల్లంతో తయారు చేసిన రాగి జావ విద్యార్థుల ఆరోగ్యానికి మంచిదని పేర్కొన్నారు. జిల్లాలో 50వేల మంది లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఇందులో 40 శాతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం, 60 శాతం ట్రస్ట్ భరిస్తుందని తెలిపారు.


రాగి జావ పంపిణీ చేస్తున్న మంత్రి అడ్లూరి

అనంతరం మంత్రి వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డీఈవో రాము, ఎంఈవో సీతామహాలక్ష్మి, అన్నపూర్ణ ట్రస్ట్ ప్రతినిధులు వీఆర్కే.శాస్త్రి, నరేశ్, మహదేవ్, కొమురయ్య, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.


కోరుట్ల: గణపయ్యను నిమజ్జనానికి తీసుకెళ్తున్న భక్తులు


ఇబ్రహీంపట్నంలో నిమజ్జనానికి తీసుకెళ్తున్న కేజీబీవీ విద్యార్థులు

వెళ్లిరావయ్యా.. బొజ్జ గణపయ్యా..

ఇన్ని రోజులు పూజలందుకున్న గణనాథుడు గురువారం నిమజ్జనానికి తరలాడు. భక్తులు పూజలు చేసి వాహనాల్లో స్వామివారిని ఉంచి శోభాయాత్ర చేశారు. ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం చెరువులు, నదులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్


ధర్మపురిలో గిరుకలకాలనీవాసుల సందడి


మల్లాపూర్: పాతదాంరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో నిమజ్జనానికి తరలుతూ..

పరామర్శ

ధర్మపురి: జైనా గ్రామానికి చెందిన జాడి రాజశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులు అయ్యోరి రాజేశ్, సొల్ల భీమయ్య తదితరులున్నారు.

అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మహత్య

గొల్లపల్లి: దట్నూర్ గ్రామానికి చెందిన జక్కుల రాజయ్య అనారోగ్యంతో గురువారం క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. రాజయ్య కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. రాజయ్య భార్య శంకరవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వివాహిత అదృశ్యం

మెట్‌పల్లి: పట్టణంలోని కళానగర్‌కు చెందిన వివాహిత బండి సువర్ణ అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లిన సువర్ణ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికారు. ఆమె ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఆమె భర్త సుధాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు వివరించారు.

ఎమ్మెల్సీ రమణ జన్మదిన వేడుకలు

జగిత్యాల: ఎమ్మెల్సీ ఎల్.రమణ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జగిత్యాలలో బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి ఆవాసంలోని పిల్లలకు ఒకరోజు భోజనం ఖర్చుతోపాటు పండ్లు పంపిణీ చేశారు. పలు ఆలయాల్లో పూజలు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గట్టు సతీశ్, మల్లేశం, ఆనందరావు, శివకేసరిబాబు, దేవేందర్ నాయక్, మల్లారెడ్డి, రాము, నిరంజన్ పాల్గొన్నారు.
సారంగాపూర్: దుబ్బ రాజన్న ఆలయంలో గురువారం ఎమ్మెల్సీ ఎల్.రమణ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ శ్రేణులు నిర్వహించాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

ఇసుక డంపులు సీజ్

కథలాపూర్: తక్కళ్లపెల్లి, బొమ్మెన శివారుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు గురువారం సీజ్ చేశారు. బొమ్మెన శివారులో సుమారు 40 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం రావడంతో అధికారులు అక్కడకు వెళ్లి సీజ్ చేశారు. తక్కళ్లపెల్లి శివారులో సుమారు 15 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను సీజ్ చేశారు. ఈ ఇసుకను సూరమ్మ ప్రాజెక్టు పనులకు అప్పగించామని ఎస్సై నవీన్‌కుమార్, ఆర్‌ఐ నాగేశ్ తెలిపారు.

ఇసుక డంపులకు వేలం

మెట్‌పల్లి రూరల్: ఆత్మనగర్ శివారులోని వరద కాల్వ గట్టుపై నిల్వ ఉంచిన 236 ట్రిప్పుల ఇసుకకు వేలం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ నీత తెలిపారు. ఈనెల 9న వేలం నిర్వహిస్తామని, వేలంలో పాల్గొనేవారు తహసీల్ కార్యాలయంలో ముందుగా రూ.10వేలు చెల్లించాలని పేర్కొన్నారు.

నిరాధార ఆరోపణలు

కొడిమ్యాల: ఓ దినపత్రికలో సహకార సంఘంపై వస్తున్న ఆరోపణలన్నీ నిరాధారమైనవని ప్యాక్స్ చైర్మన్ రాజా నర్సింగరావు అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార కేంద్రంలో గురువారం ప్రెస్ మీట్‌లో మాట్లాడారు.

ఓనమ్ వేడుకలు

మల్యాల: పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నమని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకురాలు వి.వనజానరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆల్ఫోర్స్ ఈటెక్నో పాఠశాలలో గురువారం ఓనమ్ పండుగను నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల ముగ్గులు వేశారు. దీపాలు వెలిగించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
మండల కేంద్రంలోని శ్రీవాగ్దేవి పాఠశాలలో ఓనమ్ వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
జగిత్యాల: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్‌లో వేడుకలు నిర్వహించారు. డైరెక్టర్ హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు పాల్గొన్నారు.
కోరుట్ల: పట్టణంలోని నవజ్యోతి హైస్కూల్‌లో నిర్వహించారు. ప్రిన్సిపాల్ సుజాతా సుకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మల్యాల: పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

కథలాపూర్: సిరికొండలో బీజేపీ నాయకులు గురువారం వినాయకుడికి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. మల్యాల మారుతి, ప్రశాంత్, గాంధారి శ్రీనివాస్, ప్రతాప్, శ్యాంసుందర్, అఖిల్, అజయ్, అభిరాం పాల్గొన్నారు.


వినాయకుడికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అప్రమత్తంగా ఉండాలి

మల్లాపూర్: విష జ్వరాలు ప్రబలకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి, పీహెచ్‌సీ మెడికల్ అధికారి డాక్టర్ వాహిని అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్టీ మినీ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన వైద్యశిబిరంలో విద్యార్థినులకు ఆమె వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల కిచెన్ షెడ్‌లో విద్యార్థులకు వడ్డించే వంటకాలను పరిశీలించారు. పీహెచ్‌సీ సీహెచ్‌వో రామ్మోహన్, ప్రిన్సిపాల్ లక్ష్మీప్రియాంక, ఏఎన్‌ఎం అంజమ్మ, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


వంట పరిశీలిస్తున్న డాక్టర్ వాహిని

కుక్కలతో తప్పని తిప్పలు

రాయికల్: పట్టణంలో వీధి కుక్కల బెడదతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కుక్కల దాడులతో ఆస్పత్రులపాలవుతున్నారని గురువారం యువజన సంఘం నాయకులు మున్సిపల్ కమిషనర్ మనోహర్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. చర్యలు చేపట్టాలని, లేకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సామల్ల సతీశ్, లింగ శ్రీనివాస్, అందె శంకర్, అల్లె నర్సయ్య, శ్రీగద్దె సుమన్, కడకుంట్ల మనోహర్, గట్ల కిషన్, వాసం గంగాధర్, నవీన్ పాల్గొన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

రాయికల్: పట్టణంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లను గురువారం జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో నిమజ్జనం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఎస్సై సుధీర్‌రావు, మున్సిపల్ కమిషనర్ మనోహర్‌గౌడ్‌ను ఆదేశించారు.

నిర్మల్‌కు బస్సు ప్రారంభం

ఇబ్రహీంపట్నం: మెట్‌పల్లి డిపోకు చెందిన నూతనంగా బస్సును మెట్‌పల్లి నుంచి ఇబ్రహీంపట్నం మండలం గోధూర్, ఇబ్రహీంపట్నం మీదుగా నిర్మల్‌కు గురువారం మెట్‌పల్లి డిపో మేనేజర్ దేవరాజ్ ప్రారంభించారు. ఈ బస్సు ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు, సాయంత్రం 5 గంటలకు ప్రతిరోజు 3 ట్రిప్పులు నడుస్తుందని తెలిపారు. గోధూర్, ఇబ్రహీంపట్నం, సావెల్, మోండోరా మీదుగా నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు.

పింఛన్ల వివరాలు కోరుతూ దరఖాస్తు

సారంగాపూర్: మండల కేంద్రంలో వివిధ పింఛన్ల వివరాలను అందించాలని కోరుతూ సమాచార హక్కు చట్టం కింద గురువారం ఎంపీడీవోకు దరఖాస్తు సమర్పించారు. సారంగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం తిరుపతిరెడ్డి గ్రామంలోని వృద్ధాప్య, ఇతర పింఛన్ల వివరాలు అందించాలని దరఖాస్తులో పేర్కొన్నాడు.

బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యం

మల్లాపూర్: బీజేపీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నూతనంగా నియామకమైన మొగిలిపేట గ్రామాధ్యక్షుడు వెంకటేశ్, ఉపాధ్యక్షుడు ధర్మరాజును సన్మానించారు. ముష్కరి రాజేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ


పెగడపల్లి: పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులందక ప్రభుత్వ పథకాలు దూరమయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పేద ప్రజలు హర్షిస్తున్నారని ఏఎంసీ చైర్మన్ రాములుగౌడ్ అన్నారు. నంచర్ల గ్రామంలోని రేషన్ దుకాణంలో గురువారం కొత్త రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేశారు. నాయకులు అంజయ్య, శ్యాసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం


జగిత్యాల: వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

జగిత్యాల: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఆలియా మక్సూద్ మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతి, రిజ్వాన, సునీత, సుమేర, శిల్ప, శ్రీలత, మాధవి, రాధ, సాజిద్ పాల్గొన్నారు.
కోరుట్ల: శిశుమందిర్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు స్వయం పాలన నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.
రాయికల్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నిర్వహించారు. ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు, డైరెక్టర్ తిరుపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
ఇబ్రహీంపట్నం: గోధూర్ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గోధూర్ కళాశక్తి బృందం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఎంఈవో మధును సన్మానించారు. వర్షకొండ గ్రామంలో మాజీ ఎంపీటీసీ పోనకంటి వెంకట్ ఉపాధ్యాయులను సన్మానించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో కరుణశ్రీ భారతనాట్యం ఆకట్టుకుంది.
పెగడపల్లి: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరుపుకున్నారు. హెచ్‌ఎం లలిత, విద్యార్థులు కలిసి ఉపాధ్యాయులను సన్మానించారు.
మల్లాపూర్: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
ఉపాధ్యాయులే దేశ భవిష్యత్తు నిర్మాతలని తహసీల్దార్ రమేష్‌గౌడ్, ఎంఈవో దామోదర్‌రెడ్డి అన్నారు. ఎంఆర్సీలో నిర్వహించిన మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.
కథలాపూర్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించారు. ఎంఈవో శ్రీనివాస్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
మల్యాల: నూకపల్లి మోడల్ స్కూల్‌లో నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.
విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివని మండల విద్యాధికారి నీలగిరి జయసింహారావు అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను మండల పరిషత్ కార్యాలయంలో జయసింహారావు, ఎంపీడీవో స్వాతి, తహసీల్దార్ వసంత సన్మానించారు.


32 మందికి కంటి ఆపరేషన్లు



మేడిపల్లి: భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన జీర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జగిత్యాల లయన్స్ క్లబ్ సంయుక్త రేకుర్తి కంటి హాస్పిటల్ సహకారంతో భీమారం మండలస్థాయి ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. కంటి సమస్యలు ఎదుర్కొంటున్న 32 మందిని గుర్తించి కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు నిర్వహించి గురువారం ఇంటికి పంపారు.
ఇబ్రహీంపట్నం: లయన్స్ క్లబ్ సేవలకు తమవంతు సహకారమందిస్తామని తహసీల్దార్ వరప్రసాద్ అన్నారు. గురువారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి వైద్యులతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 230 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా.. 45 మందికి శస్త్ర చికిత్సలు అవసరముండడంతో ప్రత్యేక బస్సులో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఎంపీడీవో మహ్మద్ సలీమ్, లయన్స్ క్లబ్ చైర్మన్ వెల్ముల శ్రీనివాస్‌రావు, రేకుర్తి కంటి వైద్యుడు ప్రభాకర్, ఎంఆర్ ఆసుపత్రి వైద్యుడు రాజ్‌కుమార్, పీఆర్ ఏఈ అభినవ్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ సుగుణాకర్‌రావు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పొంగని వాగులు.. నిండని చెరువులు

కొడిమ్యాల: రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసి వాగులు పొంగిపొర్లుతున్నా.. కొడిమ్యాల మండలం మాత్రం వర్షం లేక అల్లాడుతోంది. జిల్లాలోని అనేక మండలాల్లో వాగులు ఉప్పొంగి చెరువులు నిండిపోగా.. మండల పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. ప్రధాన వాగు వెడల్పు విస్తీర్ణంలో పావువంతు నీరు మాత్రమే ప్రవహిస్తోంది. దీంతో దిగువ ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు ఇంకా ఖాళీగానే ఉన్నాయి. గతేడాది ఆగస్టు 31 వరకు 750 మి.మీ. వర్షపాతం నమోదవ్వగా.. ఈసారి మాత్రం 525 మి.మీ.కే పరిమితమైంది. వర్షాల లోటు కారణంగా రానున్న రోజుల్లో భూగర్భ జలాలు తగ్గే ప్రమాదముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసే పంటలకు తగినంత నీరందక పంట చేతికి రాకముందే ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని వారంటున్నారు.


చిన్న కాలువలా పారుతున్న కొడిమ్యాల పెద్ద వాగు